# గంగాస్నానం

కోటయ్యసెట్టి మాంచి ధనవంతుడు. అతడు సంసారసుఖాలన్నీ అనుభవించి, యాభయ్యవ పడిలోకి వచ్చేసరికి, అయినవాళ్ళందరూ, "ఏమిటయ్యా, ఇంతవరకూ రెండు చేతులా గడించావు. ఈ లోకంలో వెలితి లేకుండా అనుభవించావు. వయస్సులో వున్నన్నాళ్ళూ ఒక దేవుడూ దయ్యమూ అంటూ లేకుండా గడించడంతోనే సరిపెట్టావుగదా! ఇక నీ హయాము అయిపోయిందామె. కొడుకులు పెత్తనం చేసుకోగలుగుతున్నారు. ఇంకా ఎందుకంట నీకీ సంసారపు జంజాటమంతా? - ఏదో కృష్ణా రామా అంటూ పరలోకం సంగతి చూసుకోకూడదూ? మా మాట విని, బ్రతికుండగా ఆ కాశీకి పోయి, ఆ గంగానదిలో మునిగి, విశ్వేశ్వరుని దర్శనం చేసుకుని ఇన్నాళ్లూ వ్యాపారంలో చేసిన పాపాలన్నీ కడిగేసుకో" అని సలహా ఇచ్చారు.

కోటయ్య ఆలోచించాడు. నిజమే! ఇన్నాళ్ళూ పాపమో పుణ్యమో ఎంచకుండా తెచ్చిపడేసుకోవటంలోనే తనకు సరిపోయింది. రేపు యముడు వచ్చి ఈ పాపాలన్నిటినీ మూటకట్టి తన నెత్తినవేసి లాక్కుపోతుంటే - తను మోయగలడా? ఎవరు మోస్తారు! చూడగా వీళ్లు చెప్పింది సబబుగానే వుంది. ఈ బాధంతా లేకుండా చేసుకోవాలంటే ఓ వంద వరహాలు మనవి కావనుకుని కాశీకి వెళ్లి వచ్చామనిపిస్తే సరిపోతుంది!—పరలోకాన్ని గురించిన బెడద ఇట్టే తీరిపోతుంది.

---

## పణతుల రామచంద్రయ్య

---

మరునాడే కోటయ్య శాస్త్రుర్లు దగ్గరికి పోయి కాశీయాత్రకు మంచి రోజు చూసుకువచ్చాడు. తండ్రిగారి యాత్రకు కొడుకు లిద్దరూ వడివడిగా సన్నాహాలు జరిపించేశారు. అనుకున్న రోజున తట్టాబుట్టా కట్టుకుని కోటయ్యా, ఆయన భార్యా బండిలో కాశీకి బయలుదేరారు.

ఇప్పటిలాగా ఆ కాలంలో ప్రయాణాలకు రైళ్లూ కార్లూ విమానాలూ ఉండేవికావు. ఎంత దూరం పోవాలన్నా నడిచో, తప్పితే బండ్లమీదో పోతూ ఉండేవారు.

కాశీకి పోతూ కోటయ్య దంపతులు దారిలో తమ బంధువులింట్లో


1956 రేడియో వారోత్సవమునకు

PHILIPS

మీ ఇంటికి రేడియో అవసరమే!

ఫిలిప్స్ రేడియో



కరెంటు లేక బ్యాటరీ BCA 116 B/O రు. 175/-

సంపాదించుడు:—

మోడరన్ ఆటో స్టోర్సు

కృష్ణా జిల్లాకు అధరైజ్డు డీలర్లు:

కాన్వెంటు వీధి, విజయవాడ-1.

# ★ గంగాస్నానం ★

దిగారు. ఆ బంధువు కోటయ్యతో, "కోటయ్యా, నేను చెబుతున్నానని మరేం అనుకోకుసుమీ! చిత్తశుద్ధి అనేది ఉండాలి. అది లేనప్పుడు ఎన్ని గంగాస్నానాలు చేసినా ఒకటే. ఎన్ని దేవుళ్లకు మొక్కినా ఒకటే. గంగ మన యిళ్ళల్లో లేదూ? అయినా నువ్వు ఇంత సంరంభంగా బయల్దేరుతున్నప్పుడు నిన్ను నిరుత్సాహపరచడం నా అభిమతం కాదు. లక్షణంగా వెళ్ళి గంగాస్నానం చెయ్యి. ఇదిగో, నేను సమర్పించినట్లుగా ఈ హారం తీసుకుపోయి ఆ గంగాభవానికి సమర్పించిరా" అని చెప్పి కోటయ్య చేతికి హారం ఒకటి యిచ్చాడు.

ఆపై, కోటయ్య అతనివద్ద సెలవు పుచ్చుకుని భార్యా సమేతంగా కాశీ చేరుకున్నాడు. ముందుగా కాలభైరవుడు, డుంఠి గణపతి, షణ్ముఖుడు మొదలయిన దేవతలనందరిని దర్శించారు. ఆతర్వాత విశ్వనాథుణ్ణి దర్శించా లనుకున్నారు. కాని గంగలో మునగనిదే విశ్వనాథ సందర్శనం చేసుకోరాదు కాబట్టి ఇరువురూ మణికర్ణికాఘట్టంలో స్నానానికి దిగారు.

స్నానం చేసి, సంకల్పం చెప్పించుకున్న తర్వాత, కోటయ్యకు తమ బంధువు ఇచ్చిన హారంసంగతి గుర్తుకు వచ్చింది. అతడా హారాన్ని చేత్తో పట్టుకుని, "గంగాభవాని! భక్తుడొకడు ఈ హారాన్ని నీకిమ్మన్నాడు" అంటూ దాన్ని నీటిలో విడువబోయాడు.

అంతలోనే, కోటయ్యా అతడి భార్యా ఆశ్చర్యపడేట్లుగా, గంగలో నుండి రత్న కంకణాలతో దేదీప్యంగా వెలిగిపోతున్న ఒక స్త్రీ హస్తం నీటి వెలుపలికి వచ్చి, కోటయ్య నీట వదల్తున్న ఆ హారాన్ని అందుకొని మరుక్షణం లోనే అదృశ్యమయింది!

అదంతా తన బంధువు పురాకృతపుణ్యఫలితమని కోటయ్య విస్తుపోయాడు. వెంటనే తన మొలలో నుండి ఒక రూక తీసి, "తల్లీ! ఇదిగో, ఈ బీదవాని కానుక కూడా అంగీకరించు" అని నీట విడిచాడు. కాని అది బుడుంగుమని నీటిలో మునిగి

## తత్త్వం

టెలిగ్రాఫ్ కనిపెట్టిన శాస్త్రజ్ఞుడు మోర్స్ చిత్రకారుడుగా కూడా ప్రసిద్ధికెక్కాడు. మరణశయ్యమీద, బాధపడుతున్న ఒక మనిషిని చిత్రించి, దాన్ని ఒక మిత్రుడికి చూపాడు మోర్స్.

ఆయన వైద్యుడు. చాలాసేపు కళ్లజోడు గుండా, కాస్సేపు అది లేకుండా పరిశీలించాడు చిత్రాన్ని. ఇంకో నిముషం ఆలోచించి, అర్థనిమీలితనేత్రుడై ఆ బొమ్మపై తన అభిప్రాయం చెప్పేశాడు.

"మలేరియా"



పోయింది. మునుపటివలె - దాన్ని అందుకోడానికి గంగలోనుండి చేయి రాలేదు!

కోటయ్యకు గంగాదేవిమీద మహా పెద్ద కోపం వచ్చింది. ఆ కోపంతో, గబగబా భార్యతో కూడా గంగలోనుండి ఇవతలికి వచ్చేశాడు.

ఒడ్డుకు వచ్చి ఇద్దరూ పొడి బట్టలు ధరించారు. ఇక విశ్వనాథుని దర్శనానికని బయలుదేరుతుండగా, కోటయ్య భార్య ఒక్కసారి మెడ తడిమి చూసుకుని, "ఇంకే ముందండోయ్! నా చంద్రహారం గంగలో పోయింది—" అంటూ ఏడుపు లంకించుకుంది. కోటయ్యకు కూడా దుఃఖ మాగలేదు. ఒకవేళ గంగాదేవియే తమ హారాన్ని మాయం చేసివుంటుందనుకొని ఇద్దరూ గంగవైపు తిరిగి "తల్లీ! మా హారం మా కిచ్చెయ్యి" అని ప్రార్థించారు. కాని లాభం లేకపోయింది.

ఇద్దరూ అలా దుఃఖిస్తూనే, ఎలాగో విశ్వనాథుని దర్శనం పూర్తి చేశామనిపించుకుని, తిరిగి ఆ రోజే తమ వూరికి ప్రయాణమయ్యారు.

దారిలో వాళ్లు మళ్ళీ ఆ బంధువు యింట్లో దిగారు. కోటయ్య ఆయనతో, కాశీలో జరిగిన విషయమంతా పొల్లుపోకుండా చెప్పాడు. ఆయన నవ్వి, "కోటయ్యా, నేను ముందే చెప్పానుగా! ఆత్మశుద్ధి ఉండాలి. అది లేకుండా ఎన్ని యాత్రలు చేసినా లాభంలేదు. నేనిచ్చిన హారానికి వచ్చినట్లుగా మరోసారి నీ హారానికి కూడా— చేయి నీటిపైకి రావాలని నీవు ఈర్ష్యతో కాంక్షించావు; అలా రాకపోయేసరికి గంగాదేవిమీద కోపం చూపించావు. అందువల్ల నీ కానుకను గంగ స్వీకరించలేదు. అంటే నీకింకా పరిపూర్ణమయిన ఆత్మశుద్ధి కలగలేదన్నమాట. పిచ్చివాడా, మన పెరట్లో తొట్లో ఉన్నది మాత్రం గంగ కాదూ! చూద్దువుగాని రా!" అంటూ కోటయ్యను పెరట్లో నీటితొట్టిదగ్గరికి లాక్కెళ్లాడు. కోటయ్య ఆ తొట్టిలో తొంగిచూడగా, గంగానదిలో అతడు కోల్పోయిన హారం ఆ నీటిలో స్వచ్ఛంగా మెరుస్తూ కనబడింది!

కోటయ్య ఆశ్చర్యపోయాడు. అతడు తలవంచుకుని, "నిజం. నాకింకా ఆత్మశుద్ధి కలగలేదు. మీరు మానవమాత్రులు కారు. నేనింకా పాపవిముక్తి పొందకుంటే, మీ పాదాలు స్పృశించినప్పుడు తప్పక పొందుతాను" అంటూ ఆ బంధువుకు పాదాభివందనం చేశాడు. ★

# అదృష్టవంతుడు

**వజ్రపాణి**

భీముడనే గొల్లవాడు
రాముడనే సోదరునితో
అరణ్యమున కడ్డముగా
పొరుగూరికి పోవుచుండ—
గాండ్రు గాండ్రనుచు నొక వ్యా
ఘ్రము దుమికెను వారిమీద
రాము డెగిరి చెట్టెక్కెను!
భీముని తిన్నదైచెను పులి!
ఆ మృగమేగిన పిమ్మట
రాముడు చెట్టు దిగినాడు;
ఏడ్చుచు, ఆకలితో, కా
ళ్ళీడ్చుచు పోసాగినాడు.
దాహముతో అతని నాల్క
తడి యార్చుకపోయెనోరు!
ఓరా! ఎంత దురవస్థ!
నీ రెండును దొరకదాయె!
చనగా, చనగా, ఒక రా
క్షసి వానికి ఎదురైనది!
కన్నులు కనిపించని రా
క్షసి అది! ముసలిది! టక్కరి!
"రారా! నాయనా!" అనుచు
రాముని తోడ్కొని రాక్షసి—
తన సౌధమునం దతనికి
ఘన భోజనము లిడుచుండె!
అనుదినమును రాముని చిటి
కెన వ్రేలును చూపు మనుచు
కోరును రాక్షసి! క్రొవ్విన
చో రుచి కద! నరమాంసము!
అది గ్రుడ్డిది కనుక రాము
డదో చిన్న చెట్టు వేరు
చూపును చిటికెన వ్రేలుగ!!
పాపము! రాక్షసి నమ్మను!
ఈ నాటక మెన్నినాళ్లు?
నానాటికి విసుగెత్తిన
రాక్షసి - తానొక్కనాడు
రాముని చంపి తినదలచె!
"నూయితొంగి చూడు"మనుచు
మాయలాడి చెప్పినంత—
రాముడు "భయమగునే! అ
వ్వా! ముందుగ చేసిచూపు!"
అనినంతనె "ఇట్లు చూడు!"
మని రాక్షసి తొంగిచూచె!
ఆమె కాళ్లు పట్టి అతడు
హఠాత్తుగా నూత ద్రోసె!!